# పురాతన గురుతులు



ఆశిష్ రాయచూర్

**ఉచిత పంపిణీకి మాత్రమే**
ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2024

**సంప్రదింపు సమాచారం**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్‌సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give**ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న "**ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి**" పేజీని చూడండి. ధన్యవాదాలు!

**ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు**
ప్రసంగాలు: **apcwo.org/sermons** | పుస్తకాలు: **apcwo.org/books**
చర్చి యాప్: **apcwo.org/app** | బైబిల్ కళాశాల: **apcbiblecollege.org**
ఇ-లెర్నింగ్: **apcbiblecollege.org/elearn** | కౌన్సెలింగ్: **chrysalislife.org**
సంగీతం: **apcmusic.org** | పరిచారకుల సహవాసం: **pamfi.org**
ఎ.పి.సి వరల్డ్ మిషన్స్: **apcworldmissions.org**

(Telugu - Ancient Landmarks)

# పురాతన గురుతులు

"యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు- మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి; అప్పుడు మీకు నెమ్మది కలుగును."

యిర్మీయా 6:16

# విషయ సూచిక

1. మన చుట్టూ ఉన్న ప్రపంచం మారుతూ ఉంది 1

2. క్రైస్తవ లోకం మీద మార్పుల గాలులు వీస్తున్నాయి 5

3. పురాతన గురుతులు అంటే ఏమిటి? 7

4. మన పురాతన గురుతులు 13

5. ఉద్యోగం చేసే స్థలాల యొక్క పురాతన గురుతులు 20

6. సమర్పణ కోసం పిలుపు 29

# 1

# మన చుట్టూ ఉన్న ప్రపంచం మారుతూ ఉంది

"పురాతన గురుతులు" అనే ఈ సందేశం గత కొంతకాలంగా నా హృదయంలో మెదులుతూ వుంది. దానినే ఇప్పుడు ఈ పుస్తక రూపంలో మీతో పంచుకుంటున్నాను. నేను నా జీవిత పరుగును ఆపేసి ఆ బాధ్యతలను ముందుకు కొనసాగించే రేపటి తరానికి అందించినప్పుడు నేను బహుశా ఇదే రకమైన సందేశాన్ని నా చివరి ప్రసంగాల్లో ఒకదానిగా చెప్తాను. ఈ సందేశం వాస్తవానికి బెంగుళూరు లాంటి నగరంలో ఉన్న సంఘాల కోసం ఉద్దేశించింది. ఇండియాలోని చిన్న పట్టణాలు, గ్రామాల్లో వున్న చదువరులకు వెంటనే అర్థం కాకపోవచ్చు.

## మన జీవన విధానంలో మార్పులు

మనం ఒకవేళ మనలాంటి పెద్దవాళ్ళని (25+) ఈ శతాబ్దపు తరాన్ని(1984 నుండి 2001 మధ్యలో పుట్టినవాళ్లు) పోల్చి చూస్తే, మనం పెరిగిన ప్రపంచాలకి మధ్య చాలా విషయాల్లో వ్యత్యాసాలు కనిపిస్తాయి.

- మనకి ఒక తెలుపు నలుపు టీవి, దూరదర్శన్ చానల్ ఒక్కటే ఉండేది. ఈ శతాబ్దంలో ఉన్నవాళ్ళు పోగో, ఎన్.బి.సి, ఎం.టీ.వి, స్టార్ వరల్డ్ ఇలా చాలా వాటితో పెరిగారు. ప్రసార ప్రపంచం మారుతోంది. ఈ శతాబ్దంలో ఉన్నవాళ్ళు ప్రచార మాధ్యమాల ద్వారా అభివృద్ధి చెందుతున్నారు.

- మనం రీళ్లు, గ్రామ్ఫోన్ రికార్డులతో పెరిగాం. వాళ్ళు డీవీడీలు, యంపి4 ప్లేయర్లు, ఐపాడ్ లతో పెరిగారు. వాళ్ళల్లో చాలామంది రికార్డులు అసలు చూసి వుండకపోవచ్చు.

- మనం అంబాసిడర్, ప్రీమియర్ పద్మిని, టాటా, బిర్లా లాంటి వాటిలో పెరిగాం. వాళ్ళు హెూండాలు, టోయోటాలు, బియండబ్ల్యులు, మైక్రోసాఫ్ట్, ఐబిఎమ్, గూగుల్ లాంటి వాటితో పెరిగారు.

- మనం థమ్సప్, బజాల్, ఫాంటాలతో పెరిగాం. వాళ్ళు కోక్, డైట్ కోక్, పెప్సీలతో

పెరిగారు.

- మనం స్థానిక "భోజనం తయారు" కామత్ రెస్టారెంట్ లో కాఫీ తాగాం. వాళ్ళు కేఫే, కాఫీ డే లో కాఫీ తాగుతారు.
- మనకి డయల్ చేసే ఫోన్ ఉంటే అది చాలా గొప్ప సంగతి. పొరుగువారు ఫోన్లు చేయడానికి మనిళ్ళకి వచ్చేవాళ్లు. మరి ఈ తరం వారేమో పీడీఏలు, ఎసెమ్మెస్ లాంటి వాటిల్లో పెరుగుతున్నారు. వాళ్ళెవరూ ఎప్పుడూ ఫోన్ డయల్ చేసివుండరు, ఇక చెయ్యకపోవచ్చు!
- నేను కాలేజీకి వెళ్ళేవరకు కంప్యూటర్ మీద పనిచేయలేదు. మొదటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అతి కష్టం మీద నేను 20ల్లో వున్నప్పుడు చేశాను. నా కుమారుడు జాషువా పవర్ పాయింట్లో బొమ్మలతో ప్రజెంటేషన్, యంపి4 ప్లేయర్లోకి సంగీతాన్ని డౌన్లోడ్ చేసుకోవడం, గూగుల్ లో వెతకటం, వికీపీడియాలో పరిశోధనలు చేయటం లాంటివి 10 సంవత్సరాల వయస్సులో చేశాడు. నా కూతురు రూతు అప్పుడు ఏడు సంవత్సరాల వయస్సులో వుండి నేర్చుకోవడంలో తన అన్న కన్నా ఏమీ వెనకబడిలేదు!
- మనం ఆడుకున్నప్పుడు మన వీధుల్లో ఉన్నవాళ్లే మన స్నేహితులు. ఈ రోజుల్లో యువత అంతర్జాతీయ సమాజంలో బతుకుతూ క్షణాల్లో మెసేజ్ లు పంపడం, బ్లాగ్స్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విటర్ లాంటి ఇతర సాంఘిక నెట్ వర్క్ సైట్ల ద్వారా ఆన్ లైన్లో ఉండేవారితో సంబంధాలు పెట్టుకుంటున్నారు. వాళ్ళు ప్రపంచంలో సగం దూరం అవతల వున్న వాళ్ళతో ఆటలు ఆడొచ్చు, చాటింగులు చెయ్యొచ్చు.

మన యువత, చిన్నపిల్లలు పెరుగుతున్న ఈ ప్రపంచానికి, ఇప్పుడు మనం బ్రతుకుతున్న ఈ ప్రపంచానికి మనం పెరిగిన ప్రపంచానికి చాలా తేడా ఉంది. యువత, చిన్నపిల్లలు పెరిగిన, పెరుగుతున్న ఈ కొత్త ప్రపంచంలో వాళ్ళు స్థానికులు! మనమేమో ఈ కొత్త ప్రపంచంలో వలస వచ్చినవాళ్లం.

## మన పట్టణాల్లో మార్పులు

### *జీతాలు*

ఒకప్పుడు ఐదున్నర సంవత్సరాలు కష్టపడి చదివి, బహుశా మరికొన్ని సంవత్సరాల స్పెషలైజేషన్ తరవాత ఒక డాక్టర్ మొదట్లో సుమారు 3000

రూపాయలు జీతం సంపాదించేవాడు. మరి ఈ రోజుల్లో కాలేజీ చదువు మధ్యలో ఆపేసినవాడు కాల్ సెంటర్లో పనిచేస్తు దరిదాపుగా రూ. 15000 సంపాదిస్తున్నాడు!

## *సూపర్ మార్కెట్లు నుండి షాపింగ్ మాల్స్*

మనం పెరిగేటప్పుడు సూపర్ మార్కెట్లలోనో, దుకాణాల సముదాయం వద్దనో మనం కొనుక్కునే వాళ్ళం, వాటి గురించి పెద్దగా మాట్లాడుకోవలసింది ఏమీ లేదు. ఎయిర్ కండిషనింగ్, ఎలివేటర్లు ఎస్కలేటర్లు లేవు. ఈ రోజున మన నగరాల్లో ఎయిర్ కండిషన్ ఉండి, చాలా అంతస్తుల షాపింగ్ మాల్స్ అంతర్జాతీయ బ్రాండ్లతో సిద్ధంగా అందుబాటులో ఉన్నాయి.

వీటికి అదనంగా మనం జీవనశైలిలో, జీవితాన్ని అర్ధం చేసుకొనే విధానం మొదలైన వాటిల్లో పలు మార్పులు చూస్తున్నాం.

## లోకాన్ని చూసే విధానంలో మార్పులు: ఆధునికవాదం, అత్యాధునికవాదం

సామాజిక శాస్త్రవేత్తలు గత 40 సంవత్సరాలలో, మరి ముఖ్యంగా గత 10 సంవత్సరాలలో, సంస్కృతి లేక లోకం తీరు "ఆధునికత" నుండి "అత్యాధునికత" ఆలోచనకు క్రమంగా మారుతుంది లేక మారిందని చెప్తున్నారు. మన యువత, చిన్న పిల్లలు "అత్యాధునిక" ప్రపంచ ఆలోచనావిధానంలో పెరుగుతున్నారు.

### *ఆధునికవాదం*

ఆధునికవాదం జ్ఞానోదయంతో మొదలైయింది. శాస్త్రీయత ఆనవాయితీ అయ్యింది. శాస్త్రీయత మేధస్సుల మేళవింపుతో ప్రపంచ సమస్యలు పరిష్కరించవచ్చని అనుకున్నారు. సత్యం దానంతటికి అదే కనపడుతుంది. చేయదగినవి చేయకూడనివి ఉన్నాయి. ఆధునికవాదం వలన వచ్చిన దుష్పరిణామాలే వ్యక్తిగతవాదం, స్వార్ధపరత్వం.

### *అత్యాధునికవాదం*

హేతుబద్ధంగా ఆలోచించకుండా పరిస్థితిని బట్టి నిర్ణయాలు చేయడం కట్టుబాటు అయ్యింది. "నిజాలనేవి లేవు, అర్ధాలు చెప్పడమే వుంది" (ఫ్రెడ్రిక్ నీఛా). నైతికత సందర్భానుసారం. నువ్వు బ్రతకడానికి నీకు ఇష్టమైన నైతిక విలువలు నువ్వు ఏర్పాటు చేసుకుంటావు. నువ్వు స్వేఛ్చగా వ్యక్తపరచవచ్చు,

ఎవ్వరూ నువ్వు తప్పు అని చెప్పడానికి వీల్లేదు. వ్యక్తిగత అనుభవం అశాస్త్రీయమైన అనుభవాలు, నిష్పాక్షిక నిజాల స్థానాన్ని ఆక్రమించింది. సత్యం విషయంలో రాజీ పడవలసి వచ్చినా సహనమే మార్గం. నువ్వు ఎవరినైతే ఇష్టపడతావో అతడే నీకు దేవుడు.

మన యువత, పిల్లలు సవాలు చేసే లోకంలో పెరుగుతున్నారు. ఆఖరికి జీవితానికి సంబంధించిన అత్యంత ప్రాముఖ్యమైన విషయాల్లో కూడా (నమ్మకాలు, విలువలు, జీవనశైలి) వాళ్ళు ఎంచుకోడానికి ఎన్నో ఎంపికలు అందుబాటులో వున్నాయి.

# 2
# క్రైస్తవ లోకం మీద మార్పుల గాలులు వీస్తున్నాయి

## సంఘాన్ని నడిపే విధానంలో మార్పులు

క్రైస్తవలోకంలో చాలా మార్పుల్ని చూశాం. ఉదాహరణకు, సంఘాలు కూడుకోవడం అద్దాలబొమ్మలు ఉన్న ఎత్తైన కట్టడాల్లో నుండి ఎయిర్ కండిషండ్ సభా భవనాలకు, కన్వెన్షన్ సెంటర్లు మొదలైన వాటికి మారింది. అలాగే మనం పాడే పాటల్లో పెద్ద కీర్తనల నుండి చిన్న పాటలు, సమకాలీన స్తుతి ఆరాధన పాటలకు మారాము. అలాగే పాటల పుస్తకాలు వాడడం నుండి కోరస్ షీట్లకు, వాటినుండి ఓవర్ హెడ్ ప్రొజెక్టర్లకు, వాటినుండి ఎల్సిడి ప్రొజెక్టర్లకు వాడే పెద్ద తెరలు, ఎల్సిడి గోడలకు వచ్చాము. కార్యక్రమాల్లో ఇప్పుడు డ్రామాలు, స్కిట్టులు, సంగీత రూపకాలు చూపించడం నుండి వీడియోలు చిన్న చలన చిత్రాల్లోకి వెళ్లాము.

## ప్రసంగించే సందేశంలో మార్పులు

సానుకూలమైన మార్పులు చూస్తే, దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడంలో ఎదగడం చూశాం. 1400 ల్లో మార్టిన్ లూథర్ తో వచ్చిన మత సంస్కరణోద్యమం మొదలు, మరి ముఖ్యంగా గత 50 సంవత్సరాల్లో, చాలా దూరం వచ్చాం. దేవుని వాక్యం అన్ని రకాల జీవనశైలులకు సంబంధించిందిగా చేయబడింది. కానీ ప్రపంచమంతటా ప్రసంగ వేదికల మీద ప్రమాదకరమైన సంగతులు జరుగుతున్నాయి. కాపరులు, ప్రసంగీకులు రాజీపడని దేవుని వాక్యం భోదించడం నుండి పెద్ద గుంపులను ఆకర్షించడానికి, వారిని కాపాడుకోవడానికి ఆధునికవాదం తరవాత వచ్చిన తత్వశాస్త్రాన్ని, అంతా బాగానే వుందనిపించే సందేశాలు, మానసికశాస్త్రంలోని మాటలతో కేవలం వుబ్బజేసి ఉద్రేకపరచే ఆదివారపు ఉదయకాల ఉపన్యాసాలు మొదలైన వాటికి వచ్చారు. అలాంటి ప్రసంగ వేదికల్లోని వాక్యం రెండంచులు గల ఖడ్గంగానో, సుత్తెగానో, అగ్నిగానో కాక మనస్సును ఓదార్చే సందేశంగా, సుఖంగా పండుకొనే మంచం లాగా వుంటుంది! వాళ్ళు పాపాన్ని ఎదిరించడాన్ని, జనులను పాపపు ఒప్పుకోలులోకి నడిపించడాన్ని

తిరస్కరిస్తారు. వాళ్ళు పరలోకం, నరకం వాస్తవమని మాట్లాడడానికి ఇష్టపడరు. సంఖ్య తగ్గిపోతుందని ఇలాంటి ఉపదేశాలు చెప్పరు.

## సందేశాన్ని అందించడంలో మార్పులు

మనం ఉన్న ఈ సమాచార యుగంలో ఈ శతాబ్దపు తరం, సామాన్య ప్రజానీకం రెండు రకాల లక్షణాలు కలిగి వుంటారు:

- వాళ్ళు కేవలం వినడం వరకే అయితే ఇష్టపడరు; వాళ్ళు తమ ఇంద్రియాలన్నీ పాల్గొనేలా చేయడానికి ఇష్టపడతారు. వాళ్ళకి కావలసింది వాక్య బోధన కాదు, మార్పుని తెచ్చే ఒక అనుభవం!
- హాస్యాస్పదమైన సంగతి ఏంటంటే, పెరుగుతున్న సమాచారంతో వినే సమయం తగ్గిపోతుంది!

సానుకూలమైన సంగతి ఏంటంటే, భావోద్రేకాలనన్నిటిని పనిచేయించేట్టు చేసి మార్పుని తెచ్చే అనుభవాన్ని కలిగించే కాలాతీతమైన సత్యాలను అందించే సంఘాలు, ప్రసంగీకుల సంఖ్య పెరుగుతోంది. ఇందులో సాంకేతికత, సృజనాత్మకత పెద్ద పాత్రను పోషిస్తుంది. ఇదంతా బాగానే ఉంది. కాని మరో పక్క, దృష్టి ఎక్కువగా సృజనాత్మకతతో చెయ్యడం, చూపించడం మీదకు మళ్లి, కొన్ని పురాతన గురుతులైన "పరిశుద్ధాత్మ శక్తి", దైవాభిషేకంతో జరిగే మహత్కార్యాలు, సూచక క్రియలు, అద్భుతాలు వంటి సహజాతీతమైన వాటిని కనుపర్చే విధానం కోల్పోయాం. మనం మన ఆత్మను ఉల్లాసపరచే సేవలు చేయడంతో ఆగిపోయాం. అక్కడికి వేలాదిమంది వచ్చి ఆనందిస్తున్నారు కాని పరిశుద్ధాత్ముని యొక్క మార్పునిచ్చే, స్వస్థపరిచే, విడుదలనిచ్చే శక్తిని పొందకుండా చేస్తున్నాము. మన ప్రసంగ వేదికలు అభిషిక్తులైన అపొస్తలులు, ప్రవక్తలు, కాపరులు, బోధకులు, సువార్తికులతో కాక కార్యక్రమ నిర్వాహకులు, వినోదం పంచేవాళ్లు, ఉపన్యాసకులు, కవులు, నటులతో నిండిపోయే ప్రమాదం ఉంది.

# 3

# పురాతన గురుతులు అంటే ఏమిటి?

**సామెతలు 22:28**
**నీ పితరులు వేసిన పురాతనమైన పొలిమేర రాతిని నీవు తీసివేయకూడదు.**

**సామెతలు 23:10**
**పురాతనమైన పొలిమేర రాతిని తీసివేయకుము. తల్లిదండ్రులు లేనివారి పొలములోనికి నీవు చొరబడ కూడదు.**

జాన్ గిల్ల్స్ రాసిన "ఎక్స్పొజిషన్ ఆఫ్ ద ఎంటైర్ బైబిల్" ప్రకారం పురాతన గురుతు అంటే "పురాతన హద్దు", "సరిహద్దు"; వీటితో భూములు, ఎస్టేటులు, ఆస్తులకు గుర్తులు పెట్టి, హద్దులు ఏర్పరచి, వాటిని వేరు చేస్తారు. పూర్వీకులు వీటిని పొరుగువారి అంగీకారంతో ఏర్పాటు చేసేవాళ్ళు; వాటిని తీసివేయడం చట్టవిరుద్ధం; అలా చేసేవాళ్లు శాపగ్రస్తులు. పూర్వం దీనిని చాలా హీనమైన నేరంగా చూసేవాళ్ళు. ఇది రోమియులకు ఎంత పవిత్రమైంది అంటే, వాళ్ళకి ఒక దేవత వుండి ఆ సరిహద్దులను కాపాడుతుండేది. దాని పేరు కూడా ఆ సరిహద్దుల నుండి వస్తుంది.

**ద్వితీయోపదేశకాండము 19:14**
**నీవు స్వాధీనము చేసికొనునట్లు నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో నీకు కలుగు నీ స్వాస్థ్యములో పూర్వికులు నియమించిన నీ పొరుగువాని సరిహద్దు రాతిని నీవు తీసివేయకూడదు.**

**ద్వితీయోపదేశకాండము 27:17**
**తన పొరుగువాని సరిహద్దు రాతిని తీసివేయువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరూ – ఆమెన్ అనవలెను.**

**హోషేయ 5:10**
**యూదావారి అధిపతులు సరిహద్దు రాళ్ళను తీసివేయువారి వలె నున్నారు. నీళ్ళు ప్రవహించునట్లు నేను వారి మీద నా ఉగ్రతను కుమ్మరింతును.**

నాయకులు కూడా ఆ పురాతన గుర్తులను కదిపి దోషులుగా పరిగణించబడి, దేవుని తీర్పుకు లోనయ్యారు. మనకి తెలిసినట్టు "పురాతన గుర్తులు" అనే ఈ పదం, దానికి వాడిన లేఖన భాగాలు అక్షరార్థంగా ఆస్తుల సరిహద్దులకు సంబంధించింది. కాని దానిని నేను ఆధ్యాత్మిక విషయాలకు అన్వయించి ఈ పుస్తకానికి ఒక నేపథ్యంగా వాడుకోవాలనుకుంటున్నాను.

పురాతన గుర్తులు గతించిన తరాలవాళ్లు ఈ కింది వాటిని చూపించడానికి పెట్టిన హద్దులు:

- నడవడానికి క్షేమకరమైన స్థలాలు, నడవకూడని నిషిద్ధమైన స్థలాలు
- బహుశా నిన్ను నిషిద్ధ స్థలాల్లోకి తీసుకెళ్లగల వంచన.

మారుతున్న లోకంలో మనం తప్పక గుర్తుంచుకోవలసింది: కొన్ని పురాతన గుర్తులను మనం కదపనే కదపకూడదు. కొన్ని పవిత్ర హద్దులు ఉన్నాయి, వాటిని దాటనే దాటకూడదు. దైవిక సాంప్రదాయాలు ఉన్నాయి వాటిని ఏమాత్రం పోగొట్టుకోకూడదు.

## మనం అసలు వదులుకోకూడని దైవిక సాంప్రదాయాలు

మానవ కల్పిత సంప్రదాయాలు వున్నది నిజం. అవి పనికిరావు, వాటిని తెంచేయాలి. అలాగే దైవికమైన, బైబిలు సంబంధ సాంప్రదాయాలు ఉన్నాయి వాటిని ఉంచుకోవాలి. ఇవి కలకాలం ఉండేవి.

## *మానవ కల్పిత సంప్రదాయాలు*

దేవునితో మనం నడవడానికి ఉపయోగపడని మానవ కల్పిత సాంప్రదాయాలను మనం నిరాకరించాలి.మానవ కల్పిత సంప్రదాయాలు మన జీవితంలో దేవుని వాక్యాన్ని చెల్లనిదిగా చేసి మోసం, బానిసత్వం వున్న స్థలంలోకి తీసుకెళ్తాయి.

**మార్కు సువార్త 7:13**
**మీరు నియమించిన మీ పారంపర్యాచారము వలన దేవుని వాక్యమును నిరర్థకము చేయుదురు. ఇటువంటి అనేకములు మీరు చేయుదురు.**

**కొలస్సయులకు 2:8**
**ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వజ్ఞానము**

**చేత మిమ్మును చెరపట్టుకొని పోవు వాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.**

## *దైవికమైన సంప్రదాయాలు*

అయితే, కొన్ని దైవికమైన సంప్రదాయాలు కూడా ఉన్నాయని మనం గ్రహించి వాటిని అనుసరించాలి.

**1 కొరింథీయులకు 11:2**
**మీరు అన్ని విషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను మీకు అప్పగించిన కట్టడలను గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొనుచున్నాను.**

**2 థెస్సలొనీకయులకు 2:15**
**కాబట్టి సహోదరులారా, నిలుకడగా ఉండి, మా నోటిమాట వలననైనను మా పత్రిక వలననైనను మీకు బోధింపబడిన విధులను చేపట్టుడి.**

**2 థెస్సలొనీకయులకు 3:6**
**సహోదరులారా, మా వలన పొందిన బోధన ప్రకారము కాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము.**

## ప్రస్తుత కాలానుగుణంగా ఉండటం

మనం ఉంచుకోవలసిన పురాతన గుర్తులు, మనం ఏమాత్రం దాటకూడని పవిత్రమైన హద్దులు, మనం కోల్పోకూడని దైవిక సాంప్రదాయాలు ఉన్నాయని అర్థం చేసుకున్న తరవాత, మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, ప్రస్తుత కాలానుగుణంగా మసలుకోవడం.

## *ఈ నవీన యుగంలో మారుతున్న సంస్కృతికి అనుగుణంగా ఉంటూనే పురాతన గుర్తులను ఎలా నిర్వహించాలి?*

ఎదిగిన క్రైస్తవులుగా, మనం ఉన్న ఈ నవీన ప్రపంచ సంస్కృతితో పెనుగులాడుతున్నాం. మనం పూర్తిగా భిన్నమైన లోకదృక్పథం, సంస్కృతి ఉన్న ప్రపంచంలో పెరిగామన్న వాస్తవంతో పాటు, ఈ క్రింది లేఖనాలని ఎలా అన్వయించుకోవాలో మనకు ఇప్పుడు తెలియడం లేదు.

- లోకంలో ఉంటూనే "లోక సంబంధులు కారు" (యోహాను సువార్త 17:14-18), దాని అర్థం ఏమిటి?

- లోకానికి అనుగుణంగా ఉంటూనే "లోక మర్యాదను అనుసరింపక" (రోమీయులకు రోమా 12:1,2) ఎలా ఉండాలి?
- లోకంతో సంబంధం కలిగి ఉంటూనే లోకంతో స్నేహం చేయకుండా (యాకోబు 4:4) ఎలా ఉండాలి?
- లోకమును ప్రేమించకుండా (1యోహాను 2:15-17) అనుదిన జీవితాన్ని సంతోషంగా గడుపుతూ, మనల్ని మనం కాపాడుకోవడం ఎలా?

ఇలాంటి విషయాలతోనే మనం పెనుగులాడుతున్నాం.

మనం లోకం బయట ఉండలేమని మనకి తెలుసు. ఎందుకంటే మనం లోకంలోకి పంపబడ్డాం. మనం ఉన్న ఈ కొత్త లోక సంస్కృతిని ఏం చేద్దాం? ఈ లోకానికి ఎలా స్పందించాలి? మన యువత, చిన్న పిల్లలు ఈ కొత్త లోకంలో పెరుగుతూ ఉండగా వారి సంస్కృతి మారిపోతూ ఉంది; ఆ సంస్కృతి గురించేమో మనకు పెద్దగా తెలియదు. మరి వాళ్ళకి ఏం నేర్పించాలి?

- మనం ఈ కొత్త ప్రపంచం సంస్కృతి నుంచి వేరుపడితే, దాన్ని ప్రభావితం చేయలేం, మెరుగు పరచలేం, మార్చలేం.
- మనం ఈ కొత్త ప్రపంచ సంస్కృతికి అనుగుణంగా పూర్తిగా మారిపోతే, దానిలో ఏమైతే దోషాలు ఉన్నాయో వాటిని మార్చలేం.
- మనం కాలానికి అతీతమైన సత్యాలను, నియమాలను వివరించి స్థిరపరచడం కోసం, తప్పక ఈ కొత్త ప్రపంచం సంస్కృతిని అన్వేషించి, అర్థం చేసుకొని, ఉపయోగించుకోవాలి.

ఏ సంస్కృతి కూడా దానంతట అదే మంచిదీ కాదు, చెడ్డదీ కాదు. అందుకు భిన్నంగా ప్రతి సంస్కృతిలో మంచి, చెడు అంశాలు ఉంటాయి. వాటిని తప్పక అర్థం చేసుకొని తెలివిగా మసులుకోవాలి. పౌలు దేవుని హృదయాన్ని ఇలా తెలియజేశాడు.

**1 కొరింథీయులకు 9:19-23**

**[19]నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువమందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని.**
**[20]యూదులను సంపాదించుకొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించుకొనుటకు నేను ధర్మశాస్త్రమునకు**

**లోబడినవానివలె ఉంటిని.**
**21దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు**
**లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు**
**ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానివలె ఉంటిని.**
**22బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధము**
**చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనై యున్నాను.**
**23మరియు నేను సువార్తలో వారితో పాలి వాడనగుటకై దానికొరకే సమస్తమును**
**చేయుచున్నాను.**

బహుశా 1 కొరింథీయులకు 9లో ఉన్న వాక్యాలు మనచుట్టూ ఉన్నవాళ్ళతో ఎలా మసులుకోవాలో బోధించే అత్యంత ప్రాముఖ్యమైనవి—అందరి మనుషులకు అన్ని విధాలుగా ఉండడం. ఎవరికైతే సేవ చేస్తున్నామో వారిలాగా మారడం. పౌలు తన కాలంలో అది అవసరమని భావిస్తే, మనం కూడా తప్పక ఆ విధంగా చెయ్యాలి!

**1 కొరింథీయులకు 10:32,33**
**32యూదుల కైనను గ్రీసుదేశస్థుల కైనను, దేవుని సంఘమున కైనను అభ్యంతరము**
**కలుగ జేయకుడి.**
**33ఈలాగు నేను కూడ స్వప్రయోజనమును కోరక, అనేకులు రక్షింప బడవలెనని వారి**
**ప్రయోజనమును కోరుచు, అన్ని విషయములలో అందరిని సంతోషపెట్టుచున్నాను.**

1 కొరింథీయులకు 10:32,33 ని అపొస్తలుడైన పౌలు 1 కొరింథీయులకు 9:19-23లో ఏమైతే చర్చించాడో దాని వెలుగులో అర్థం చేసుకోవాలి. పౌలు అన్ని విషయాలలో అందరిని సంతోషపెట్టడానికి కారణం సొంత లాభం కోసం కాదు, తనవైపు ప్రజలను ఆకర్షించుకోడానికి కాదు కాని, క్రీస్తునందు విశ్వాసంలోకి నడిపించడానికే.

*ఏదైనా ఒక దానికి అన్వయించుకోవడం అంటే అప్పటికి అమలులో ఉన్న సంస్కృతి సహాయంతో శాశ్వతమైన దానిని నిర్ధారించడం*—(ఫౌండర్ ఆఫ్ ఫ్యామిలిప్రైస్ స్థాపకులు రేజీ జోయినర్).

ఈ లోకం మారుతూ ఉంది. నిన్న పని చేసింది ఈ రోజు పనిచేయక పోవచ్చు! మనం కొత్త ప్రపంచానికి సర్దుబాటు చేసుకోవలసిన అవసరత ఉంది. మనం నిత్యత్వపు సత్యాలను కొత్త ప్రపంచ సంస్కృతిలో భాగమైన గుర్తులు, భాషను ఉపయోగించి అందించాలి. అయితే అలా చేయడంలో ప్రమాదాలు తప్పక ఉన్నాయని మనం జాగ్రత్తగా ఉండాలి. మనం ఈ సంస్కృతిలో అక్కడక్కడా

ఏవో కొన్ని అంశాలను అనాలోచితంగా తీసుకొని కాలాతీతమైన సత్యాలను తెలియజేయడానికి వాడలేం. మనం ఈ కొత్త ప్రపంచ సంస్కృతిని తీసుకొని వాడే ప్రయత్నం చేసేటప్పుడు పురాతన గుర్తుల విషయంలో రాజీపడకూడదు.

# 4

# మన పురాతన గురుతులు

నేను జీవితంలోని అనేక ముఖ్యమైన విషయాలలో కొన్ని మారుతున్న గాలుల గురించి చర్చించి, ఈ విషయాలలో మన పురాతన గుర్తులను మీ గమనానికి తేవాలని ప్రయత్నిస్తాను.

- వ్యక్తిగత జీవితము మరియు స్వభావం,
- వివాహము మరియు కుటుంబము,
- ఉద్యోగం చేసే స్థలం,
- సంఘ జీవితం,
- పరిచర్య.

కొన్ని గాలులు వీస్తున్నప్పుడు వాటికి అనుగుణంగా మన ప్రయాణాన్ని మార్చుకొని గాలి వీస్తున్న చోటికి వెళ్ళాలి. లేకపోతే మనం వెనకబడిపోయి, ప్రస్తుత కొత్త ప్రపంచం నుండి వేరైపోతాం. అప్పుడు, వేరే వైపు వీచే మార్పులనే గాలులు మనల్ని పవిత్ర సరిహద్దులను దాటేలా చేసి దైవిక సాంప్రదాయాల్ని కోల్పోయేలా చేస్తాయి. మనం తుఫానులలో లంగరు వేయడానికి పురాతన సరిహద్దులను వాడుకొంటూ, ఈ మార్పు గాలుల గుండా ప్రయాణం చేయడం తప్పక నేర్చుకోవాలి.

నాకు ఈ పుస్తకంలోనే అన్ని రకాల మార్పులను, అన్ని జీవిత పరిస్థితులను గురించి మాట్లాడే ఉద్దేశం లేదు. నేను సాధ్యమైనంత జ్ఞానాన్ని, అవగాహనను అందించాలనే ఉద్దేశంతో ఉన్నాను. తద్వారా ఇప్పుడు వీస్తున్న మార్పుల గాలులకు లేక రాబోయే సంవత్సరాలలో మన మీదకు వీచే వాటికి ఎలా స్పందించాలో మనం తెలుసుకుంటాం. మనందరం పురాతన గుర్తుల్లోనే ఉండి–పవిత్ర సరిహద్దులను దాటకుండా, దైవికమైన సాంప్రదాయాలను పోగొట్టుకోకుండా ఉండాలని నేను కోరుకుంటున్నాను.

మనందరి విషయంలో నా కోరిక ఏంటంటే మార్పులకు సరిగ్గా స్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉండడమే కాక, మన ప్రపంచంలోకి ఈ పురాతన గుర్తులను తీసుకువెళ్లాలని సవాలు చేయడానికి ఇష్టపడుతున్నాను. ఆ విధంగా మన ప్రపంచంలోని మార్పులనే గాలుల కారణంగా శిథిలమైపోతున్న స్థలాలను మార్చవచ్చు. వ్యాపార స్థలాల్లో, ప్రభుత్వం, విద్య, ఆటలు, ప్రసార మాధ్యమాలు, వినోద కార్యక్రమాలు, ఫ్యాషన్లు, మిగిలిన అన్ని చోట్ల కొంతమంది ప్రజలు పురాతన గుర్తులకు, పవిత్ర సరిహద్దులకు, దైవిక సంప్రదాయాలకు అనుగుణంగా జీవించడం ఊహించండి. మనం మన లోకానికి నిజంగా ఉప్పుగా, వెలుగుగా ఉంటాము!

నా పిలుపు కేవలం ఇదే—**పరిశుద్ధ గ్రంథంలో నిలిచి ఉండండి**. **బైబిలే** మన పురాతన గురుతు!

సత్యం కాలానుగుణంగా మారేది కాదు. సత్యం సంపూర్ణమైంది. దేవుని వాక్యమే సత్యము (యోహాను సువార్త 17:17). దేవుని ఆదేశాలు పరిస్థితులను బట్టి మారవు. అవి ఎప్పుడూ ఒకేలా ఉంటాయి. దేవుడు ఏమి అన్నాడో నిర్ణయించడానికి ఓట్లు వెయ్యం. దేవుడు ఏది అనుకున్నాడో అదే చెప్పాడు, తానేది చెప్పాడో అదే చేస్తాడు. ఆయన చెప్పినదానిని మనం అనుసరిస్తాం.

## వ్యక్తిగత జీవితానికి మరియు స్వభావానికి పురాతన గుర్తులు

## *పరిశుద్ధత*

**1 పేతురు 1:14-16**
**14"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని'' వ్రాయబడి యున్నది.**
**15కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక**
**16మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి.**

**హెబ్రీయులకు 12:14**
**అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు.**

పరిశుద్ధంగా ఉండడం అంటే "దేవుని కోసం ప్రత్యేకింపబడి ఉండటం". దాని అర్థం నేను దేవునికి చెందిన వ్యక్తిని. కాబట్టి నేను చెప్పేది, చేసేది తప్పక దేవునిదై

ఉండాలి, దైవికమైనదై ఉండాలి, దైవ భక్తిని కనపరచాలి.

ఈ ప్రమాణాన్ని బట్టే, మనం చెప్పేవి, చేసేవి, వేసుకునేవి మొదలైన వాటన్నిటిపై తప్పక తీర్పు తీర్చుకోవాలి. అయితే మన పవిత్రతా నియమాలు అదే రకమైన నియమాలు లేనివారి నుండి దూరం చేయడానికి ఉద్దేశించినవి కావు. మనం వారిచేత ప్రభావితులం కాకుండా, వారితో సంబంధం కలిగి వుండవలసిన అవసరం ఉంది.

యేసు "సుంకరులతోను పాపులతోను" (మత్తయి సువార్త 9:11) చాలా చక్కగా కూర్చొని భుజించాడని గుర్తుంచుకోవాలి. దీని అర్థం నేను వాళ్ళు వేసుకొనేవి కొంతవరకు వేసుకోవచ్చు, వారు వాడే పెర్ఫ్యూమ్లు వాడొచ్చు, వాళ్ళలా కనబడొచ్చు, అయితే దేవుని ఎదుట నా వ్యక్తిగత పరిశుద్ధతా నియమాలు కోల్పోకూడదు.

పరిశుద్ధత అనేది ప్రపంచంలో మనం వున్న ఎలాంటి స్థలానికైనా, సంస్కృతికైనా సంబంధం లేని పురాతనమైన గురుతు!

దేవుని పరిశుద్ధ నియమాలు సంపూర్ణమైనవి. అవి ఆయన పిల్లలందరికి లోకంలోని ఏ ప్రాంతంలో వున్నా, ఏ సంస్కృతిలో పనిచేస్తున్నా ఒకేలా ఉంటాయి. విశ్వాసులుగా, మన నైతిక విలువల్ని మనమే ఏర్పాటు చేసుకోలేం. అవి దేవుని వాక్యంలో మనకోసం వివరించబడ్డాయి. మన సంఘంలోకి జొరబడిన నవీనయుగానికి చెందిన ఆలోచనా విధానం అంటే నైతిక విలువలు పరిస్థితులను బట్టి మారతాయనే తత్వజ్ఞానాన్ని అలవరచుకోవాలి. అంటే మన నైతిక విలువలను మనమే నిర్వచించు కోవాలి, పరిశుద్ధతను గురించిన విలువలు సంస్కృతి నుండి సంస్కృతికి మారుతుంటాయి అని చెప్పే బోధలు, ఉపదేశాల విషయంలో తప్పక జాగ్రతపడాలి. ఇది అలా ఉండడానికి వీలు లేదు. బైబిలును లోకంలో ఎక్కడ చదివినా ఒకేలా వుంటుంది, దేవుడు తన పిల్లలందరికి ఒకటే చెప్తాడు!

స్త్రీలు ప్రత్యేకంగా గుర్తుంచుకోవల్సింది ఏంటంటే, మీ వస్త్రధారణలో రెండు ముఖ్యమైన విషయాలు వెల్లడి కావాలి—తగు మాత్రంగా వుండడం, దైవభక్తి కలిగి వుండడం.

**1 తిమోతికి 2:9,10**

**9మరియు స్త్రీలును అణకువయు స్వస్థబుద్ధియు గలవారై యుండి, తగుమాత్రపు**

**వస్త్రముల చేతనే గాని జడలతో నైనను బంగారముతో నైనను ముత్యములతో నైనను మిగుల వెలగల వస్త్రములతోను అలంకరించుకొనక,**
**[10]దైవభక్తి గలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా సత్క్రియల చేత తమ్మును తాము అలంకరించు కొనవలెను.**

నేను గ్రహించింది ఏంటంటే కొంతమంది వస్త్రధారణ విషయంలో మితంగా వుండడాన్ని ఆయా సంస్కృతుల్లో ఆయా రీతుల్లో అర్థం చేసుకుంటారని వాదించవచ్చు. వాళ్లేమంటారంటే ఒక సంస్కృతిలో సిగ్గుకరమైనవి మరొక సంస్కృతిలో చాలా బాగున్నాయని అనుకోవచ్చు. దీనికి నా స్పందన రెండు విధాలుగా వుంటుంది. మొదటిది, లేఖనాలు స్త్రీలు "హృదయపు *అంతరంగ స్వభావము*" అలంకరించుకోవడం మీద దృష్టిపెట్టాలని, అదే దేవుని దృష్టిలో చాలా విలువైనదని (1 పేతురు 3:4) పిలుపునిస్తుంది. కాబట్టి సంస్కృతులతో నిమిత్తం లేకుండా విశ్వాసులైన స్త్రీల దృష్టి తప్పక దీని మీదే ఉండాలి. రెండవదిగా, నీవు వున్న సంస్కృతిలో ఉన్న పరిస్థితులకు తగ్గట్టు నీవు మితముగా వుండాలి.

## *యథార్థత*

**సామెతలు 10:9**
**యథార్థముగా ప్రవర్తించువాడు నిర్భయముగా ప్రవర్తించును. కుటిల వర్తనుడు బయలుపడును.**

మనం మన జీవితానికి సంబంధించిన దేనిలోనైనా యథార్థత, నిజాయితీ విషయంలో రాజీ పడ కూడదు. ఇది పరిస్థితులు ఎంత వత్తిడి చేసినా కదపగూడని సరిహద్దు.

## *కఠోర శ్రమ*

**సామెతలు 10:4**
**బద్ధకముగా పని చేయువాడు దరిద్రుడగును; శ్రద్ధ గలవాడు ఐశ్వర్యవంతుడగును.**

మనం కొన్నిసార్లు ఇతరులకు కలిగిన తక్షణ విజయాల వైపు ఆకర్షించబడతాం. మార్క్ జుకర్ బర్గ్, 23 సంవత్సరాల వయస్సులో హార్వర్డ్ లో చదువు మధ్యలో ఆపేసి, ఫేస్ బుక్.కామ్ కనుక్కొని, వెబ్ వాడకం రెండవసారి అమాంతం పెరగడానికి కారకుడయ్యాడు. ఈ పుస్తకం రాస్తున్న సమయానికి 15 మిలియన్లకు పైగా ఆస్తిని సంపాదించాడు. ఒకే ఒక మంచి ఆలోచనతో, సుమారుగా నాలుగు సంవత్సరాలలో, దాదాపు తక్షణ విజయాన్ని పొందాడు!

క్షణాల్లో పొందిన విజయాలు గురించిన కథలు విన్నప్పుడు, చూసినప్పుడు కొన్నిసార్లు మనం కూడ వాటిని తేలికగా పొందేందుకు వెతికే స్థితిలోకి వెళ్తాం. కష్టపడి పని చేయడం ఇక ఏ మాత్రం సరిపడనిదిగా కనబడుతుంది. కాని "పురాతన గురుతు" ఏమని చెబుతుందంటే నీకు శ్రద్ధ లేని చేతులు ఉంటే నువ్వు పేదవాడివౌతావు. శ్రద్ధగలవారు విజయాన్ని చూస్తారు.

విప్రో ఛైర్మన్, అజీమ్ ప్రేమ్జీ, ఒక వారంలో సగటున 80 గంటలు పని చేస్తాడని మీకు తెలుసా? ఏవరైనా అతని టీమ్ లో పనిచేయాలని అనుకుంటే, ఆయన వేసే ప్రశ్నల్లో ఒకటి ఏంటంటే, "ఒక వారంలో నువ్వు ఎన్ని గంటలు పని చేస్తావు?" ఎవరైనా ఛైర్మన్ తో కలసి ప్రత్యక్షంగా పనిచేయాలనే ఆశ వున్నవాళ్ళు కనీసం 60-70 గంటలు ఒక వారంలో పనిచేయడానికి ఇష్టపడాలి! నేను మనందరిని సామర్ధ్యానికి మించి పనిచేయమని ప్రోత్సహించటంలేదు కాని, విజయం చౌకగా రాదని మనమంతా అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాను.

## ప్రాధాన్యతలు

మన ప్రాధాన్యతలు నిత్యమూ సవాలు చేయబడుతూ ప్రతిదీ ఆయా పరిస్థితుల మీద మనం అర్థం చేసుకొనే దాని మీద ఆధారపడి వుంటుందని చూసే లోకంలో ఉన్నాం.

మార్కు సువార్త 12:29-31; మత్తయి సువార్త 6:33 ఇప్పటికీ అలానే వున్నాయి, అవి మన జీవితంలో ప్రాధాన్యతల విషయంలో ఉంచుకోవలసిన పురాతన గుర్తులు.

**మార్కు సువార్త 12:29-31**
**29 అందుకు యేసు - ఓ ఇశ్రాయేలూ, వినుము, ప్రధానమైనది ఏదనగా మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు.**
**30 నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెనను నది ప్రధానమైన ఆజ్ఞ.**
**31 రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింప వలెనను నది రెండవ ఆజ్ఞ. వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను.**

**మత్తయి సువార్త 6:33**
**కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింప బడును.**

విశ్వాసులమైన మనకు దేవుని ప్రేమించడం, రాజ్యపు ఉద్దేశాలను సాధించడం అనేవి వ్యక్తిగత సుఖాలు, వ్యక్తిగత ఆశయాలు మొదలైన వాటికన్నా పైగా ఉండాలి. మనిషి యొక్క విలువను కేవలం అతడు ఏమి సొంతంగా కలిగివున్నాడో దాని ఆధారంగానే కొలిచే ఈ లోకంలో, మనకి అర్థం అయ్యేది ఏంటంటే మనం ఏం కలిగివున్నామో అనే దానికన్నా మనం ఏమై వున్నామో అనేదే ఎక్కువ ప్రాముఖ్యమైనది!

**లూకా సువార్త 12:15**
**మరియు ఆయన వారితో మీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్త పడుడి. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను.**

## సాక్ష్యము

మన సాక్ష్యాన్ని ఎల్లప్పుడూ కాపాడుకోవాలి. మన జీవితం, మన పనులు, వైఖరి, ప్రవర్తనలే మన సాక్ష్యాలు. అవే మనం ఎంత మౌనంగా ఉన్నా మన చుట్టూ వున్నవారితో మాట్లాడుతుంటాయి. మనల్ని ఎవ్వరూ నిందించడానికి అవకాశం లేనివిధంగా సాక్ష్యాన్ని కాపాడుకొనే ప్రతి ప్రయత్నం తప్పక చేయాలి. ఎవ్వరూ తప్పుపట్టడానికి వీలులేని జీవితాన్ని జీవించాలి. మన జీవితం మనం వెంబడించేవాని స్తుతులను తప్పక కనపరచాలి (1 పేతురు 2:9).

# వివాహం మరియు కుటుంబం కోసం పురాతన గుర్తులు

## వివాహము

**హెబ్రీయులకు 13:4**
**వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను. వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును.**

విశ్వాసులుగా మనకు అర్థమయ్యేది ఏంటంటే వివాహం దేవుని చేత అభిషేకించబడిన వ్యవస్థ. ఇది జీవితాంతం నిలిచి ఉండే నిబంధన. ఇది మనం కదపరాని పురాతన గురుతు. డేటింగులు చేసేవాళ్ళు గుర్తుంచుకోవలసింది ఏంటంటే మీరు పెళ్లి చేసుకోనంతవరకు మీకు పెళ్లి కానట్టే. వివాహం యొక్క బాధ్యతల్లో అడుగుపెట్టక మునుపు వివాహపు హక్కులను సాధన చెయ్యలేవు. వివాహం అయిన వాళ్ళు, వివాహమనేది ఇద్దరి కోసం, కేవలం ఇద్దరి కోసమే రూపొందించబడిందని గుర్తుంచుకోవాలి. అంతర్ వలయాన్ని కాపాడుకోండి.

## *కుటుంబం*

కుటుంబం దేవుని రూపకల్పన. నీవు నీ కుటుంబానికి పరిచర్య చేస్తున్నప్పుడు, దైవనిర్ణయ పరిచర్యను నెరవేరుస్తున్నావు. అది ఇతర దైవ అభిషేక పరిచర్యల లాంటిదే (ప్రసంగించడం, ప్రవచించడం, అద్భుతాలు చేయటం). అందుచేత, ఒకడు తన కుటుంబానికి సేవచేయడం ఒక పురాతన గురుతు. దానిని మనం విడిచిపెట్టకూడదు. మనం మన కుటుంబాల్లో వెచ్చించబడడానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

మనం విశ్వాసులుగా (స్థానికసంఘం) దేవునిచే రూపొందించబడిన ఒక విశాల సమాజంలో భాగస్తులమని నమ్ముతూనే, మన హద్దులు ఎక్కడ వున్నాయో తెలుసుకోడానికి తప్పక జాగ్రత్తపడాలి. మనం కుటుంబాన్ని విశాల సంఘ సమాజంలో కలిసిపోనివ్వ కూడదు.

## *తలిదండ్రుల పట్ల గౌరవం*

**సామెతలు 1:8,9**
**8నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము, నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము.**
**9అవి నీ తలకు సొగసైన మాలికయు నీ కంఠమునకు హారములునై యుండును.**

మన తల్లిదండ్రులను సన్మానించడం, గౌరవించడం, వారికి సేవచేయడం పాత కాలానికి చెందిందిగా కనబడ వచ్చు. విశ్వాసులుగా, మనం తలిదండ్రులను సన్మానించాలని దేవుని వాక్యం ఆజ్ఞాపిస్తుంది (ఎఫెసీయులకు 6:1-3). ఇది మనం విడిచిపెట్ట కూడని దైవిక సాంప్రదాయం.

# 5
# ఉద్యోగం చేసే స్థలాల యొక్క పురాతన గురుతులు

మనం వ్యక్తిగత జీవితం, ప్రవర్తన కోసం చర్చించిన పురాతన గుర్తులే కార్యాలయాలకూ వర్తిస్తాయి. ఇవే పురాతన గుర్తులను పనిచేసే ప్రపంచంలోకి తీసుకువెళ్ళండి. ఈ పురాతన గుర్తుల విషయంలో రాజీ పడేట్టు చేయడానికి కొత్త ప్రపంచ సంస్కృతిని అనుమతించొద్దు.

## స్వేచ్ఛ

ఈ రోజుల్లో మనం ఉద్యోగస్థులకు తాము కేవలం "పనివారిగా" కాక సంస్థలో భాగమనే భావన కలిగించడానికి ఆయా రకాల పద్ధతులను, పేర్ల నియమావళిని వాడుతున్నాం. మనం ప్రజలు స్వేచ్ఛగా ఉంటూనే పనిచేయాలని కోరుకుంటున్నాం. చాలాసార్లు ఉద్యోగస్థులు స్వేచ్ఛ కావాలంటే క్రమశిక్షణ అక్కర్లేదని తప్పుగా అర్థం చేసుకుంటారు.

స్వేచ్ఛ అంటే క్రమశిక్షణ లేకపోవడమని కాదు. స్వేచ్ఛ అంటే లెక్కలు చెప్పనవసరంలేదని కాదు. ఇది ఆఫీసుకు ఎప్పుడు రావాలి, ఆఫీసు నుండి ఎప్పుడు వెళ్ళాలి, నువ్వు ఎంత చెల్లించాలి, ఎంత సొంత అవసరాలకు ఖర్చుపెట్టి బిల్లులు కంపెనీకి పంపాలో నిర్ణయించడం గురించి కాదు. ఇది ఏ హోటల్లో నువ్వు వుండాలనుకుంటున్నావో నిర్ణయించుకోవడం గురించి కాదు. ఇవేవీ కార్యాలయంలో స్వేచ్ఛ గురించినవి కాదు. ఏ మంచి సంస్థకైనా ఈ విషయాలన్నిటిలో సరిహద్దులు, సూచనలు కావాలి. లేకపోతే అక్కడ గందరగోళం వుంటుంది. పనిచేసే చోట నిజమైన స్వేచ్ఛ అంటే నీకున్న సామర్థ్యాలన్నిటిని నీ సంస్థకు ఎక్కువ విలువను సృష్టించడానికి, అనవసరమైన వత్తిడులు, జోక్యాలు లేకుండా అవసరమైనంత వెసులుబాటును కలిగివుండడమే. అది కొత్త ఆలోచనలను పంచుకోడానికి, లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని చేరుకొనే దారులను నిర్ణయించుకోడానికి కలిగివున్న ఆధిక్యతకు సంబంధించినది.

**ఎఫెసీయులకు 6:7**
**మనుష్యులకు చేసినట్టు కాక ప్రభువునకు చేసినట్టే యిష్టపూర్వకముగా సేవచేయుడి.**

## సందర్భానుసార నైతికత, పరిస్థితులకనుగుణమైన నైతిక విలువలు

సందర్భానుసార నైతికత, పరిస్థితుల కనుగుణమైన నైతిక విలువలతో ప్రపంచాన్ని చూసే విధానం ఆధునికవాదం తరవాత కాలంలో వచ్చినప్పుడు వ్యాపార, వ్యక్తిగత విలువలు కార్యాలయాల్లో సవాలు చేయబడ్డాయి. తప్పొప్పులు, నలుపు తెలుపులు మసకబారాయి. లాభం, సరైన సంబంధాలు, తక్షణ విజయాల కోసం విలువలు, నైతికత, యథార్థతలు యధార్ధతలు గాలికి వదిలేశారు.

కాని ఇప్పటికీ చదవదగిన పురాతన గుర్తులు వున్నాయి:

**సామెతలు 10:9**
**యథార్థముగా ప్రవర్తించువాడు నిర్భయముగా ప్రవర్తించును. కుటిలవర్తనుడు బయలుపడును.**

ఆయా వృత్తుల్లో ఉన్నవాళ్ళు మనం వున్న లోకాన్ని ప్రభావితం చేయాలి గాని మనం దానికి ప్రభావితులం కాకూడదు. నేను మిమ్మల్ని సవాలు చేయాలనుకుంటున్నాను: తేడాని చూపించండి; కేవలం బతుకుదెరువు కోసం చూడకండి!

## సంఘ జీవితానికి పురాతన గుర్తులు

### *సంగీతం*

సమకాలీన సంగీతం తప్పు కాదు. ఈ కొత్త తరంతో ముడిపడి వున్న సంగీతంతో కూడిన దేవుని పాటలు గొప్ప సంగతే. అయితే దేవుణ్ణి అనుభవించడం కన్నా సంగీతాన్ని హెచ్చించే పాటల విషయంలో తప్పక జాగ్రతగా ఉండాలి.

**ద్వితీయోపదేశకాండము 31:19**
**కాబట్టి మీరు ఈ కీర్తన వ్రాసి ఇశ్రాయేలీయులకు నేర్పుడి, ఈ కీర్తన ఇశ్రాయేలీయుల మీద నాకు సాక్ష్యార్థముగా నుండునట్లు దానిని వారికి కంఠోపాఠముగా చేయుడి.**

దేవుడు పాటలు రాయబడడం ఇష్టపడడానికి వాటిని తన ప్రజలకు నేర్పించి, తన వాక్యమును వారి నోటిలో వుంచి, ఆయన్నీ, ఆయన చేసిన

వాటిని ఎప్పుడూ గుర్తుచేసేవిగా ఉంటాయన్నది ఒక కారణం. మనం ఈ పురాతన గుర్తు నుంచే సమకాలీన పాటలను పరీక్షించాలి. ఒక పాట దేవుని ఉద్దేశాన్ని సాధించడానికి సహాయపడుతుందా?

అలాగే, పాతవి గొప్పవైన విశ్వాస కీర్తనలను అశ్రద్ధ చేయవద్దు. ఇవి దైవజ్ఞానంతో నిండి ఉండి, విశ్వాసాన్ని కనుపరచే కీర్తనలు.

**ఎఫెసీయులకు 5:19**
**ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు...**

మనకి అన్నీ కావాలి—కీర్తనలు, పాటలు, సువార్త గీతాలు—ఇవి మన ప్రభువును సన్నుతించడానికి వాడే పద్ధతులు!

## *క్రమశిక్షణ*

దరిదాపుగా అందరు కాపరులూ కాపరి కర్రను వాడడానికి భయపడతారు. ప్రతి కాపరి తన గొర్రెలను పచ్చని గడ్డివద్దకు నిలకడైన నీళ్లవద్దకు తీసుకువెళ్లడానికే కాక వాటిని నడిపించడానికి, కాపాడడానికి కూడా దుడ్డు కర్ర, దండము కావాలి.

మెడికల్ ప్రపంచంలో మనం మరణకరమైన రోగంతో ఉన్నవారికి ఉపశమన సేవ అందిస్తూ ఉంటాం. దీని ఉద్దేశం ఏంటంటే వారి ఆఖరి రోజుల్ని సాధ్యమైనంత సుఖవంతంగా చేయడం. ఇది శారీరకంగా శ్రమపడుతున్న వారికి చాలా మంచిది. అయితే పాపంలో ఉన్నవారికి, దేవుని కృపను కోల్పోయే అంచున ఉన్నవారికి సంఘం ఉపశమన సేవను అందించలేదు (హెబ్రీయులకు 12:15). కేవలం నరకంలోనే నిరంతరం గడపబోయే వారిని ఈ భూమి మీద సుఖముగా ఉండేలా చేయడంవల్ల ఉపయోగం లేదు. దానికి బదులుగా కత్తి చేత వాళ్ళ పాపానికి కారణమౌతున్న కుడి కంటినో, కుడి చెయ్యినో "పెరికి పారవేయడ"మనే అసౌకర్యమైన ప్రక్రియకు సహాయపడితే మేలు (మత్తయి సువార్త 5:29-30). సంఘమా, మీ కాపరిని నిజమైన కాపరిగా వుండనివ్వండి. తన దుడ్డుకర్రను, దండమును వాడనివ్వండి, ఎందుకంటే అది లేకుండా అతడు గొర్రెలను నడిపించలేడు, సరిదిద్దలేడు, కాపాడలేడు.

**1 కొరింథీయులకు 4:21**
**మీరేది కోరుచున్నారు? బెత్తముతో నేను మీ యొద్దకు రావలెనా?**

మనం అపరిమితమైన కృపను నమ్ముతాం, కాని దైవిక క్రమశిక్షణను కూడా నమ్ముతాం. కృప పేరిట దైవిక జీవితం అవలంబించడాన్ని బలి చెయ్యొద్దు. ఇదే కాక మనం క్రమశిక్షణను కూడా ఎక్కువగా చేయకూడదు. లేదంటే దేవుని కృప లేకుండా మనం ఎవ్వరమూ ఏదీ చేయలేమని మర్చిపోయినట్టే!

## *నాయకత్వానికి విధేయత*

ఆధునిక వాదం తరవాత లోకంలో "గౌరవం", "సన్మానం", "లోబడుట", "విధేయత"ల్ని చెడ్డ మాటలుగా చూస్తున్నారు. ఈ వైఖరి సంఘంలోకి కూడా జొరబడింది.

పురాతనకాల గుర్తు ఇలా ఉండాలి:

**హెబ్రీయులకు 13:17**
**మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్ప వలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడి యుండుడి.**

# పరిచర్య కోసం పురాతన గుర్తులు

## *వస్త్రధారణ*

మన ప్రసంగ వేదికల వెనుక బోధకులు యాజకుల అంగీలు వేసుకొనడం నుండి చాలా దూరం వెళ్ళి సూట్లు, మామూలు బట్టలు వేసుకొనే దగ్గరకు వచ్చాం. బోధకులను వాళ్ళు వేసుకొనే బట్టలను బట్టి తీర్పు తీర్చకండి. వాళ్ళు తోడేళ్ళ బట్టలు వేసుకున్న గొర్రెలై యుండవచ్చు! ముఖ్యమైనది ఏంటంటే వాళ్ళ జీవితం, ప్రవర్తన, వాళ్ళ సందేశం యొక్క నైతికత, వాళ్ళు విడుదల చేసే అభిషేకం. పురాతన గురుతులు పాటిస్తున్నంత వరకు మామూలు బట్టలు వేసుకోడంలో తప్పేమీలేదు!

## *మర్యాదలు*

నాకు ఈ రోజున క్రైస్తవ లోకంలోని కొన్ని విషయాలు చూస్తే బాధగా వుంది. బోధకులు, సేవకులు సాదాసీదాగా ఉండాలని చేసే ప్రయత్నంలో వాస్తవానికి పరిచర్యలో నైతిక విలువలను పట్టించుకోవడం లేదు. ప్రసంగ వేదిక ముందు ఓ బోధకుడు నిలబడి, కేవలం తన సంఘం ముందు నిమ్మళంగా ఉన్నట్టు కనబడడం కోసం తన భార్యతో ప్రతి వారం ఎన్నిసార్లు లైంగికంగా కలుస్తున్నాడో

చెప్పడం ఊహించగలరా? వత్తిడి లేకుండా చేసుకొనే క్రమంలో నియమాలు లేని భాష, చవకబారు ఎగతాళి మాటలు ఇంకా అనేకమైన నిస్సారమైన విషయాలతో ప్రసంగవేదిక పవిత్రతను పోగొట్టుకున్నాం.

ఓ వ్యక్తి అతడు పరిచర్య మొదలుపెట్టినప్పటి నుండి నాలుగుసార్లు విడాకులు తీసుకొని, ఇప్పుడు అయిదవసారి పెళ్లి చేసుకొని కాపరిగా, బోధకునిగా టెలివిజన్ పరిచర్య చేస్తున్నాడు. మనం దీనిని ఎందుకు సహిస్తున్నాం?

పరిచర్యలోను, ఆధ్యాత్మిక నాయకత్వంలోను ఉన్నవారికి ఉండవలసిన పురాతన గుర్తు ఇది:

**1 తిమోతికి 3:1-5**
**1ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది.**
**2అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధి గలవాడును, మర్యాదస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగిన వాడునైయుండి,**
**3మద్యపానియు కొట్టువాడును కాక, సాత్వికుడును, జగడమాడని వాడును, ధనాపేక్షలేని వాడునై,**
**4సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచు కొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను.**
**5ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?**

క్రైస్తవ లోకంలోవలె మనం కూడా పరిచర్యలో వున్నవారికి ఉండవలసిన ఏ ప్రమాణాలైతే దేవుని చేత ఇవ్వబడ్డాయో వాటి విషయంలో అశ్రద్ధగా ఉన్నాం. సేవకులైన వారు కేవలం మానవ మాత్రులు అనేది నిజమే అయినా దేవుడు కొన్ని ప్రమాణాలు నియమించి వాటిని మనం తప్పక చేయాలని చూస్తున్నాడు. ఇవి మనం అతిక్రమించలేని పురాతన గుర్తులు!

## *సందేశం*

అపొస్తలుడైన పౌలు నుండి గంభీరమైన హెచ్చరిక:

*"మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక, నిష్కాపట్యము గల వారమును దేవుని వలన నియమింప బడిన వారమునై*

*యుండి, క్రీస్తునందు దేవుని ఎదుట బోధించు చున్నా ము"* అని పౌలు చెప్పాడు (2 కొరింథీయులకు 2:17).

దేవుని వాక్యాన్ని చెరపడమంటే ఏంటి? దీని అర్థం వాక్యానికి వేరేవాటిని కలపడం. ప్రేక్షకులకు వాక్యాన్ని ఇష్టమైనదిగా చెయ్యడం కోసం నైతిక విలువలను ఆయా విషయాల ఆధారంగా నిర్ణయించాలనే సిద్ధాంతం (అంటే సంపూర్ణాధికారాలు దేనికీ/ఎవ్వరికీ లేవు అనే సిద్ధాంతం), ఆధునికవాదం తరవాత వచ్చిన తత్వశాస్త్రం, దేవుడు కాదు మానవ మేధస్సే శక్తివంతమైందనే మానవతా వాదం, జీవితమంతా బాగానే ఉంది అని భ్రమపరిచే "ఫీల్-గుడ్" ఆలోచనలతో కలుషితం చెయ్యడం! ఇది ప్రపంచమంతటా ప్రసంగవేదికల మీద జరుగుతున్నట్టు అనిపిస్తుంది. అలాగని కొంతమంది బోధకులు బైబిలును వాడనట్టు కాదు, లేఖనాలను ఉదహరించటల్లేదనీ కాదు. కానీ ఈ కొత్త ప్రపంచానికి సరిపడేలా ఉండే ప్రయత్నం చేస్తూ, వాళ్ళు వినడానికి ఇష్టపడేవే మనం చెప్పాలని కోరుకొనే ప్రేక్షకుల కోసం వాక్యాన్ని చెరిపేస్తున్నారు!

**2 తిమోతికి 4:2-4**
**2 వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము, బుద్ధి చెప్పుము.**
**3 ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని**
**4 సత్యమునకు చెవినియ్యక కల్పనా కథల వైపునకు తిరుగుకాలము వచ్చును.**

మనం ఒక వర్తమానం సరైనదో కాదో అనేది ఎంతమంది దానిని వినడానికి నమోదు చేసుకున్నారనే దాన్ని బట్టి నిర్ణయించలేం. మంచి ఉపన్యాసకుడెవరైనా ప్రేక్షకులను ఆకర్షించగలడు. ఒక ప్రసంగం సరైనదో కాదో తీర్పు తీర్చడానికి ఏకైక మార్గం దానిని రాజీపడని దేవుని వాక్యపు వెలుగులో పరీక్షించాలి.

యేసు రాజ్య వర్తమానాన్ని మృదువుగా చెప్పలేదు. ఆయన ఇచ్చిన పిలుపు ఏంటంటే: *"...ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను."* (లూకా సువార్త 9:23).

**యోహాను సువార్త 6:66,67**
**66 అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింప లేదు.**

**[67]కాబట్టి యేసు- మీరు కూడా వెళ్లిపోవలెనని యున్నారా అని పండ్రెండు మందిని అడుగగా...**

యేసును చాలామంది విడిచిపెట్టి ఆఖరికి 12 మంది శిష్యులే మిగిలారు. యేసు వాళ్లని మీరు కూడా వెళ్లిపోవాలనుకుంటున్నారా? అని అడిగాడు.

మీరు యేసు ప్రసంగించినప్పుడు సరిగ్గా ఉపదేశించలేక పోయాడేమోనని అనుకొని వుండవచ్చు, ఎందుకంటే ఆయన ప్రసంగించిన తరవాత ఆయన చెప్పినవి విన్నవారు ఆయన్ని విడిచిపెట్టేశారు. (మీరు ఒక ప్రసంగాన్ని ప్రజల వ్యతిరేక స్పందనను బట్టే తీర్పు తీర్చకూడదు—సత్యము బోధించడం వాళ్లకి ఏ మాత్రం ఇష్టం లేకపోతేనో?). కాని జనసమూహాలు ఆయన్ని వెంబడించినట్టు మనకి తెలుసు. ఎందుకంటే ఆయన వాక్కు తండ్రి యొక్క స్వచ్ఛమైన వాక్కు, ఆయన తండ్రి క్రియలు చేశాడు!

మన ప్రసంగాల్లో రాజీలేని, చెరుపబడని దేవుని వాక్యమనే పురాతన గురుతు వుండాలి.

## *విధానాలు*

పరిచర్య చేసేటప్పుడు సువార్తను పురాతన గురుతులైన సూచకక్రియలు, ఆశ్చర్యకార్యాలు, అద్భుతాలతో, పరిశుద్ధాత్మ శక్తితో ప్రకటించాలి. యేసు ఇదే చేశాడు. మనల్ని కూడా ఇదే చేయమని నేర్పాడు. సువార్తల్లో యేసు చెప్పిన ఉపమానములకన్నా చేసిన అద్భుతాలే ఎక్కువ ఉన్నాయి.

వాస్తవానికి యేసు ఇలా చెప్పాడు:

**యోహాను సువార్త 10:37,38**
**[37]నేను నా తండ్రి క్రియలు చేయని యెడల నన్ను నమ్మకుడి,**
**[38]చేసిన యెడల నన్ను నమ్మకున్నను, తండ్రి నాయందును నేను తండ్రియందును ఉన్నామని మీరు గ్రహించి తెలిసికొనునట్లు ఆ క్రియలను నమ్ముడని వారితో చెప్పెను.**

పౌలు ఇలా చెప్పాడు,

**1 కొరింథీయులకు 2:4,5**
**[4]మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని**
**[5]నేను మాటలాడినను, సువార్త ప్రకటించినను, జ్ఞాన యుక్తమైన తియ్యని మాటలను**

**ఉపయోగింపక పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని.**

ఇదే మన పురాతన గురుతు, దీనినే మనం ఈనాటి ప్రసంగాలను కొలవడానికి వాడాలి. నైపుణ్యంతో కూడిన ఉపన్యాసాలు, మల్టీమీడియా ప్రదర్శనలను చూసి దేవుని వాక్యం బోధించడం, ఇలానే వుండాలి అనుకునేలా చేసే అవివేకపు ఆలోచనల్ని అనుమతించకండి. యేసే మన కొలమానం! ఆయన ఏమని చెప్పాడంటే వాక్యము చెప్పడంతోపాటు తప్పక అద్భుతాలు సూచక క్రియలు కూడా వుండాలి. ఈ మానవాతీతమైన ప్రదర్శనను ఎదుర్కొనేట్టు చేయడమే జనాలు ఆలయానికి వచ్చినప్పుడు మనం ఇవ్వగల ఉత్తమమైన "మార్పునొందించే అనుభవం"!

మనం సంఘంగా ఈ లక్ష్యం వైపుకే తప్పక వెళ్ళాలి. ఇక్కడికే మనం తప్పక వెళ్ళాలి!

సాంకేతికతను వాడడం, మార్పులేని సత్యాలను నూతన విధానాలలో తెలియజేయడంలో తప్పేమీ లేదు గాని, నా ఆందోళన ఏంటంటే అలా చేస్తూ ఎక్కడో మనం రాజ్యం మీద దృష్టిని కోల్పోతున్నాం, దేవునిలో సంపూర్ణతకు బదులు ప్రేక్షకులను ఆకట్టుకోవడం కోసం, వచ్చిన వాళ్ళని కాపాడుకోడానికి పనికిరాని బేరసారాలు, చౌకబారు వ్యాపారం వైపు మళ్లుతున్నాం. మనం మన విశ్వాసానికి కర్త దాన్ని కొనసాగించు వాడైన యేసు మీద దృష్టి పెట్టడంకన్నా వ్యక్తి-ప్రాధాన్యత కలవారమౌతున్నాం.

మనం మన సేవ చేసే పద్ధతిలో, ఉద్దేశాలలో దేనికీ తలొగ్గని యథార్థవంతులంగా ఉండాలి. *"మన సేవ నిందింప బడకుండడం కోసం ఏ విషయంలోనూ నేరానికి అవకాశం ఇవ్వం. కానీ అన్ని విషయాల్లో దేవుని పరిచారకులుగా మనలను మనమే మెప్పించుకొంటున్నాం"* (2 కొరింథీయులకు 6:3,4).

దేవుని సేవకులుగా మన పిలుపుకు తగ్గట్టుగా ఉందాం—దేవుని పరిశుద్ధాత్మ శక్తితో సహజాతీతమైన వాటిని కనపరుస్తూ వాక్యాన్ని బోధించుదాం. ఇవిగాక ఇక ఏది వాడినా అది కేవలం మనం జనుల హృదయాలను కలిపే వంతెనలు కట్టడానికే ఉపయోగపడుతుంది. అలా చేసి పురాతన గురుతులను పక్కన పెట్టకూడదు.

APCలో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1 కొరింథీయులకు2:4,5 ; హెబ్రీయులకు 2:3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మా నమ్మకం.

మా ప్రధానాంశం యేసు ! మా సాధనం దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ! మా భారం ప్రజలు! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత!

# 6

# సమర్పణ కోసం పిలుపు

- పురాతన గురుతులకు అనుగుణంగా బతకడానికి నిన్ను నీవు సమర్పించుకో.
- నీ పునాదులు దేవునియందు, ఆయన వాక్యమందు లోతుగా ఉండేలా సమర్పించుకో. దేవుడు మారనివాడు, ఆయన వాక్యం మారనిది. నువ్వు తూచే ప్రతిదానికి దేవుని వాక్యమే తప్పనిసరి కొలమానం, నీ జీవితాన్ని దేనికొరకైనా వెచ్చించడానికి తగినదో కాదో చూడడానికి దేవుని వాక్యాన్నే వాడాలి; ఏదైనా దైవిక విలువలకు తగ్గట్టుగా వుందో లెక్కించడానికి వాడే కొలబద్ద దేవుని వాక్యమే; ఏది ఒప్పు, ఏది తప్పు అనేది చూడడానికి, గ్రహించడానికి వాడే భూతద్దం దేవుని వాక్యమే. నువ్వు పురాతన గురుతుల విషయంలో రాజీ పడడానికి వీచే మార్పు గాలులను అనుమతించవద్దు.
- ఏమాత్రం దాటకూడని పవిత్ర సరిహద్దులు ఉన్నాయని మర్చిపోవద్దు. కొన్ని దైవిక సాంప్రదాయాలు ఉన్నాయి, వాటిని కొనసాగించాలి.
- ఈ పురాతన గుర్తులను "నీ" ప్రపంచంలోకి తీసుకెళ్లడానికి నిన్ను నీవు సమర్పించుకో.
- ఉపయోగపడే మార్పు గాలులకు అనుగుణంగా మారు, సవరించుకో. మిగిలిన వాటన్నిటిలో పురాతన గురుతులకు తగినట్టు జీవించు.
- పురాతన గురుతులను సరిగ్గా అందించు.

నేను ఈనాటి తరాన్ని కోరేదేంటంటే నీ జీవితం, నీ మాట, నీ ప్రవర్తన, క్రైస్తవ జీవితానికి తగినట్టుగా వుండేలా నిన్ను నీవు సమర్పించుకో. మనం జీవించే జీవితమే రాబోయే తరాలకి మనం అందించే సందేశం. ఈనాటి తరం వాళ్ళు ముందున్న తరాలవాళ్లని పురాతన గుర్తుల పరిధిలోనే కట్టుకునేలా తప్పక చూడాలి. ఆదికాండంలో ఉన్న చట్టం ఏంటంటే మనం తయారుచేసేవి మనలానే ఉంటాయి—మనం ఎలాంటి వారమో అలాంటి వాటినే పండిస్తాం.

నేను ఈ నవతరంతో మాట్లాడి, వాళ్ళ మనసుల మీద దాడిచేస్తున్న సమాచారాన్నంతటిని ఎలా జల్లించి దానిలోని మంచి చెడు తెలుసుకోవాలో నేర్పించాలని ఆశగా వుంది. నేను ఈ నవతరంతో మాట్లాడి, వాళ్ళు ఎలా పురాతన గుర్తుల లోపలే ఉండాలో నేర్పించాలని ఆశగా ఉంది. నేను ఈ నవతరంతో మాట్లాడి, వాళ్లు ఎలా సరిగ్గా నాయకత్వాన్ని అందుకోవాలో, ధిక్కార స్వరం లేకుండా (అబ్షాలోము చేసిన తప్పు చేయకుండా), పరిపక్వత లేని మాటలు మాట్లాడకుండా (రెహబాము చేసిన తప్పు చేయకుండా) నేర్పించాలని ఉంది. అయితే ఈ తరం వాళ్లమైన మనం పురాతన గురుతుల లోపలే బ్రతికినట్లైతే, వాళ్ళ స్పందనలకు కొంత ఆకారాన్ని ఇవ్వొచ్చు!

దేవునిలో పైకి ఎదగండి, ఆయనలో లోతుగా వెళ్ళండి. అయితే అమలులో ఉన్న పురాతన గురుతులను అతిక్రమించకండి!

# నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.**

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. ***"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."*** **(రోమా 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా ప్రత్యక్షపరచుకొని పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

**"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమా 10:9).**

మీరు కూడా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.*

*ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు,*

అలాగే మరే వ్యక్తి నన్ను రక్షించలేడు. నేను నా పాపాలకు క్షమాపణ పొందలేను.

ఈ రోజు, మీరు నా కోసం మరణించారని, మీరు నా పాపాలకు వెలను చెల్లించారని, మీరు మృతులలో నుండి తిరిగి లేచారని నేను నా హృదయంలో విశ్వసిస్తున్నాను మరియు నా నోటితో ఒప్పుకుంటున్నాను, మరియు మీపై విశ్వాసం ద్వారా, నేను నా పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందుతున్నాను.

యేసయ్యా, నీకే కృతజ్ఞతలు. నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింత తెలుసుకోవటానికి మరియు నీకు నమ్మకంగా ఉండటానికి నాకు సహాయం చెయ్యి.

ఆమెన్.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన, ఒక కుటుంబ చర్చి, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చి**గా, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.
- ఒక **శిక్షణా కేంద్రం**గా, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.
- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్థవంతమైన పరిచర్య చేస్తాము.
- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

ఆల్ పీపుల్స్ చర్చ్ లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్శనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

# ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Praying in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work—Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

**యుక్తవయస్కులు**
**వ్యక్తిగత సర్దుబాట్లు**
**సంబంధాల సవాళ్లు**
**విద్యాసంబంధమైన వెనుకబాటు**
**పని సంబంధిత సమస్యలు**
**కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక**
**తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు**
**ప్రవర్తన రుగ్మతలు**
**వ్యక్తిత్వ లోపాలు**
**మానసిక / భావోద్వేగ సమస్యలు**
**ఒత్తిడి / ట్రామా**
**ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం**
**ఆధ్యాత్మిక సమస్యలు**
**జీవిత శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

**వెబ్‌సైట్**: **chrysalislife.org**
**ఫోన్:** +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
**ఇమెయిల్**: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు 'క్రైస్తవ నాయకుల సదస్సు' ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"ఆల్ పీపుల్స్ చర్చి"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

**Account Name:** All Peoples Church
**Account Number:** 50200068829058
**IFSC Code:** HDFC0004367
**Bank:** HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

**దయచేసి గమనించండి:** ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి **apcwo.org/give** ని సందర్శించండి.

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.


**ధన్యవాదాలు, దేవుడు మిమ్మును దీవించుగాక!**

## DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

**ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల**

**apcbiblecollege.org**

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (ఎ.పి.సి-బి.సి)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో**: క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్**: ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్**: **apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

“పురాతన గురుతులు” అనే ఈ సందేశం గత కొంతకాలంగా నా హృదయంలో మెదులుతూ వుంది. దానినే ఇప్పుడు ఈ పుస్తక రూపంలో నేను మీతో పంచుకుంటున్నాను. నేను నా పరుగును ఆపేసి ఆ బాధ్యతలను ముందుకు కొనసాగించే రేపటి తరానికి అందించిప్పుడు నేను బహుశా ఇదే రకమైన సందేశాన్ని నా చివరి ప్రసంగాల్లో ఒకటిగా చెప్తాను.

ఈ లోకం మారుతూ ఉంది. నిన్న పని చేసినది ఈ రోజు పని చేయకపోవచ్చు. ఈ నూతన లోకానికి మనల్ని మనం వర్తింప జేసుకోవాలి. ఈ నూతన లోకపు సంస్కృతికి చెందిన గురుతులు, భాషలనే వాడుతూ మనం నిత్య సత్యాలను ఈ లోకానికి అందించాలి. అయితే అలా చేయడంలో మనం గమనించాల్సిన కొన్ని ప్రమాదాలున్నాయి. నేటి సంస్కృతిలోని కొన్ని విషయాలను అక్కడక్కడా ఉన్నవాటిని తీసుకొని వాటిని నిత్యసత్యాలను బోధించడం కోసం వాడకూడదు. ఈ నూతన లోకపు సంస్కృతిని అన్వయించు కొనేటప్పుడు మనం పురాతన గురుతుల విషయంలో రాజీ పడకూడదు.

కొన్ని గాలులు వీస్తున్నప్పుడు మనం వాటికి అనుగుణంగా మన తెరచాపలు సరి చేసుకుంటూ పయనించాలి. లేకపోతే మనం వెనకాలే విడిచి పెట్టబడి ఈ నూతన వర్తమాన లోకంతో సంబంధం కోల్పోతాం. అదే సమయంలో కొన్ని మార్పు గాలులు మనల్ని పవిత్ర సరిహద్దులు దాటిపోయేలా నడిపించి దైవికమైన సంప్రదాయాలను కోల్పోయేలా చేస్తున్నాయి. ఈ మార్పుల గాలుల గుండా జీవితాలను నడిపించడం మనం నేర్చుకోవాలి. మనకెదురయ్యే ఆయా తుపానులగుండా సాగడానికి మనకు అందుబాటులో ఉన్న పురాతన గురుతులను ఉపయోగించాలి.

బైబిలుతో నిలిచి ఉండండి. మన పురాతన గురుతు బైబిలే !


**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org